ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- జిల్లావ్యాప్తంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు
- యేసు బోధనలు ప్రపంచ శాంతికి సందేశం
- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన చర్చిల్లో క్రిస్టియన్లతో కలిసి ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ప్రార్థనలు చేశారు. నర్సంపేట పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విద్యార్థి సంఘాల నాయకుడు ఉత్తమ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడారు. యేసు క్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి సందేశాలు అన్నారు. అంతేకాకుండా చెన్నారావుపేట మండలం తిమ్మరాయిన్‌పహాడ్ గ్రామంలోని పునీత రాయప్ప చర్చిలో ఫాదర్ యాగారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో దొంతి పాల్గొన్నారు. ప్రజలు శాంతియుతంగా జీవించాలని కోరారు. నెక్కొండలోని పరిశుద్ధ లూకా దేవాలయంలో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. నల్లబెల్లిలోని సీఎస్ఐ పరితోమా దేవాలయంతోపాటు జీసస్ గస్పల్ బాప్టిస్ట్ చర్చిలో రెవరన్ ఈసంపల్లి ప్రసాద్, మత్తయ్ ఆధ్వర్యంలో క్రిస్టియన్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఖానాపురం మండలవ్యాప్తంగా చర్చిల్లో పాస్టర్లు కేక్‌లు కట్ చేసి శాంతి సందేశాన్ని వినిపించారు. బుధరావుపేట, ఖానాపురంలో జరిగిన ప్రార్థనల్లో ఎస్సై రఘుపతి పాల్గొన్నారు. ఖిలావరంగల్ పడమరకోటలోని జరిగిన కార్యక్రమాల్లో 37, 38 డివిజన్ల కార్పొరేటర్లు వేల్పుగొండ సువర్ణ, బైరబోయిన ఉమ హాజరై కేక్ కట్ చేశారు. దుగ్గొండి మండలంలోని చర్చిల్లో క్రిస్టియన్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వరంగల్ మండిబజార్‌లోని సెంటినరీ ట్రినిటీ బాప్టిస్ట్ చర్చిలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండిబజార్‌లోని టీపీసీ చర్చిలో తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై కేక్ కట్ చేసి క్రిస్టియన్లకు శుభాకాంక్షలు తెలిపారు. రాయపర్తిలోని మన్నా చర్చితోపాటు అన్ని గ్రామాల్లో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకున్నారు. సంగెం మండలంలోని చర్చిల్లో కేక్‌లు కట్ చేసి పంపిణీ చేశారు. గవిచర్ల చర్చిలో మాజీ సర్పంచ్ దొణికెల రమా శ్రీనివాస్ పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అంతేకాకుండా వరంగల్ 18వ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లోని బేతెస్థ చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని పాల్గొన్నారు. వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లి సీబీసీ, 18వ డివిజన్ లేబర్‌కాలనీలోని సీబీసీ, ఎనుమాముల, కాశీబుగ్గ, కొత్తపేట, ఆరెపల్లిలోని చర్చిల్లో క్రిస్టియన్లు ప్రార్థనలు చేశారు. పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు బెరెకా బాప్టిస్ట్ చర్చిలో ఏర్పాటు చేసిన వేడుకల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని కేక్ కట్ చేశారు. గ్రామానికి చెందిన మహిళా నాయకురాలు తొర్రి పద్మా కుమారస్వామి ఆధ్వర్యంలో పేద క్రైస్తవులకు చీరెలు పంపిణీ చేశారు. వర్ధన్నపేట మండలంలోని చర్చిల్లో కేక్‌లు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

కాశీబుగ్గ: భగత్‌సింగ్‌నగర్ బేతస్థ చర్చిలో మాట్లాడుతున్న తూర్పు మాజీ ఎమ్మెల్యే నరేందర్

చెన్నారావుపేట: తిమ్మరాయినిపహాడ్ పునీత రాయప్ప చర్చిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట: మహేశ్వరంలోని బాలయేసు దేవాలయంలో..

గిర్మాజీపేట: క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ సారయ్య, పర్వతగిరి: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

దుగ్గొండి: కొనుగోలు కేంద్రంలో ధాన్యంపై టార్పాలిన్లు కప్పిన రైతులు

అకాల వర్షం.. రైతన్న ఆగమాగం

- జిల్లాలో తడిసిన ధాన్యం
- నర్సంపేట డివిజన్‌లో మిర్చి పంటకు తీవ్ర నష్టం

నర్సంపేట/ఖానాపురం/దుగ్గొండి, డిసెంబర్ 25: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వల్ల జిల్లావ్యాప్తంగా అకాల వర్షాలు కురుస్తున్నాయి. నర్సంపేట డివిజన్‌లోని అన్ని మండలాల్లో మంగళవారం రాత్రి నుంచి వర్షాలు కురుస్తున్నాయి. ధాన్యం కోసి కల్లాల వద్ద ఆరబెట్టిన రైతులు కొందరైతే.. మరికొందరు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో తరలించగా వర్షానికి ధాన్యం తడిసిపోయింది. వరి, పత్తి రైతులకు నష్టం వాటిల్లింది. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. అలాగే, ఖానాపురం మండలంలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి కాకపోవడంతో బుధవారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షానికి అశోక్‌నగర్, ఖానాపురంలో రైతులు ధాన్యంపై టార్పాలిన్లు కప్పి రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయినా కొంతవరకు ధాన్యం తడిసింది. పది రోజులుగా ధాన్యం ఆరబోసుకుంటున్నామని, అకాల వర్షాల కారణంగా తిప్పలు తప్పేలా లేవని రైతులు వాపోతున్నారు. దుగ్గొండి మండలంలో ఇటీవల మిర్చి పంటలో వచ్చిన బ్లాక్ త్రిప్స్, ఎర్రనల్లి వంటి కీటకాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ క్రమంలో అకాల వర్షాలకు పూత, కాతలో నీరు నిలిచి కాయలు రాలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తాలు తడవకుండా అన్నదాతలు పరదాలు కప్పే ప్రయత్నం చేస్తున్నారు.

జిల్లాలో తేలికపాటి వర్షం

ఖిలావరంగల్: జిల్లావ్యాప్తంగా తేలికపాటి వర్షం కురిసింది. మంగళవారం రాత్రి నుంచి చిరు జల్లులతో కూడిన వర్షం కురిసినట్లు వాతావరణ శాఖ పేర్కొంది. చెన్నారావుపేటలో 34.8 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కాగా, నల్లబెల్లిలో అతి తక్కువగా 2.0 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది.

ఘనంగా వాజ్‌పేయి జయంతి

నర్సంపేట/కరీమాబాద్/గిర్మాజీపేట/కాశీబుగ్గ/పర్వతగిరి/ఖిలావరంగల్, డిసెంబర్ 25: దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని బుధవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. నర్సంపేటలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే, వరంగల్ ఆర్టీఏ జంక్షన్‌లో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవి వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఉర్సులో బీజేపీ నేత కుసుమ సతీశ్ ఆధ్వర్యంలో వాజ్‌పేయికి నివాళులర్పించారు. వరంగల్ 28వ డివిజన్‌లోని పిన్నవారి వీధి కార్పొరేటర్ గందె కల్పన కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కాశీబుగ్గ జంక్షన్‌లో వాజ్‌పేయి జయంతి నిర్వహించారు. అనంతరం సమైక్య వాక్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆధ్వర్యంలో 20, 21వ డివిజన్ల పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అరూరి రమేశ్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు తదితరులు కేక్ కట్ చేశారు. పర్వతగిరి మండలంలోని చింతనెక్కొండ, పర్వతగిరిలో మాజీ ఎంపీటీసీ కుడికాల శ్రీధర్, పట్టపురం ఏకాంతంగౌడ్, వీరారపు పిచ్చిరెడ్డి, గూడ నరేందర్ వర్మ, బత్తిని దేవేందర్ కేక్‌లు కట్ చేశారు. వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో బీజేపీ నేతలు పండ్లు పంపిణీ చేశారు.

కాశీబుగ్గ: కేక్ కట్ చేస్తున్న బీజేపీ నేతలు

వర్తక సంఘం నూతన కార్యవర్గం

రాములు, కొమురయ్య

దుగ్గొండి, డిసెంబర్ 25: మండలంలోని గిర్నిబావిలో బుధవారం వర్తక సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సార రాములు, ఉపాధ్యక్షుడిగా బుర్గుల బాబురావు, కార్యదర్శులుగా ఆడెపు కొమురయ్య, నల్లా నర్సింహారెడ్డి, కోశాధికారిగా కటకం సాంబమూర్తి, గౌరవాధ్యక్షుడిగా శింగిరికొండ రమేశ్, కార్యవర్గ సభ్యులుగా దేవులపల్లి రవి, న్యాతని నరేశ్, సానబోయిన మల్లికార్జున్, ఆడెపు శ్రీశైలం, అనుములు కుమారస్వామి, మండల శంకర్, ఒరంగంటి భద్రయ్య, ఎం చంద్రమౌళి, జట్టబోయిన రాజు, మద్దెల స్వామి, రంగు సుధాకర్ ఎన్నికయ్యారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నర్సంపేట, డిసెంబర్ 25: పట్టణంలో బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఓబీసీ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి బుధవారం అందించారు. సర్వాపురానికి చెందిన తోకల ఉప్పలయ్య అనారోగ్యంతో ప్రైవేటు ఆస్పత్రిలో వైద్య సేవలు పొందాడు. ఆయన సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ. 20 వేలు మంజూరయ్యాయి.

9 గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేయొద్దు

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్యనారాయణ

నర్సంపేట, డిసెంబర్ 25: మండలంలోని 9 గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేయొద్దని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నర్సంపేట మున్సిపాలిటీలో ముత్తోజిపేట, రాజుపేట, మాదన్నపేట, నాగుర్లపల్లి, పర్శనాయక్ తండా, మహేశ్వరం, రాములునాయక్ తండా, రాజపల్లి, ముగ్దుంపురం గ్రామాలను విలీనం చేయడం ప్రజలకు ఇష్టం లేదన్నారు. ఆయా గ్రామాలను పంచాయతీలుగా కొనసాగించాలని కోరారు. గ్రామాల విలీనంతో స్వయం ప్రతిపత్తిని కోల్పోతాయని పేర్కొన్నారు. గ్రామాల్లో ఈజీఎస్ పథకం రద్దయితే ఉపాధి కరువై నిరుపేద కూలీలు తీవ్ర ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. ప్రజల అభీష్టం మేరకే ప్రభుత్వాలు పని చేయాలని సూచించారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు రాంకిషన్

ఖిలావరంగల్, డిసెంబర్ 25: ప్రభుత్వం వెంటనే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గజ్జెల రాంకిషన్, గాజె వేణుగోపాల్ డిమాండ్ చేశారు. టీఎన్జీవోస్ భవనంలో బుధవారం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పెండింగ్ వేతనాలు విడుదల చేసి, సీపీఎస్‌ను రద్దు చేయాలన్నారు. పీఆర్సీని వెంటనే ప్రకటించాలని కోరారు. సమావేశంలో టీఎన్జీవోస్ నాయకులు పాలకుర్తి సదానందం, హేమానాయక్, ఇంద్రసేనారెడ్డి, బత్తిని రమాదేవి, శ్రీజ్యోతి, రజిత, సునీత నాయర్, మధు, శంకేశ రాజేశ్, గణేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు రాంకిషన్

ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సారంగపాణి

మాజీ ప్రజాప్రతినిధులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

నల్లబెల్లి, డిసెంబర్ 25: మాజీ ప్రజాప్రతినిధులకు రేవంత్‌రెడ్డి సర్కారు పెన్షన్ సౌకర్యం కల్పించాలని మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. మండలంలోని నాగరాజుపల్లె శివారు మద్దిమేడారంలో బుధవారం వారు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే మాజీ ప్రజాప్రతినిధులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారని, ఏడాది పూర్తయినా అమలు చేయడం లేదని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడం కాంగ్రెస్ పాలనా వైఫల్యానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మురళీధర్‌రావు, రాజేశ్వర్ రావు, రాజారాం, ప్రతాప్‌సింగ్, మసూద్, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

షాపుల్లో టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

రూ. 81,200 విలువైన గుట్కా ప్యాకెట్ల పట్టివేత

గుట్కా ప్యాకెట్లను చూపుతున్న పోలీసులు

గీసుగొండ, డిసెంబర్ 25: దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం దాడులు చేశారు. మండలకేంద్రంలోని పుల్లూరి రవి తన కిరాణా షాపులో పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. టాస్క్‌ఫోర్స్ పోలీసులు కిరాణా షాపులో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ. 81,200 విలువైన గుట్కా, అంబర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. అనంతరం వారిని గీసుగొండ పోలీసులకు అప్పగించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, TALALA UMAMAHESWARI SREEVALLI W/o. TALALA VENKATESH R/o H.No: 31-3-783, Flat No. 304, Sri Datta Mansion, Parimala Colony, Road No. 10 Hanamkonda. 506370, T.G. Change my name from NANDIGAMA UMAMAHESWARI SREEVALLI to TALALA UMAMAHESWARI SREEVALLI for all purposes.

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్రక్టిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.

NT-326623

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

వర్ధన్నపేట, డిసెంబర్ 25: వేర్వురుగా జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని కడారిగూడెం గ్రామానికి చెందిన దోపతి రవీందర్‌రెడ్డి(45) ద్విచక్ర వాహనంపై వరంగల్‌కు వెళ్లి తిరిగి గ్రామానికి వస్తున్నాడు. ఈ క్రమంలో కట్రాల్ల సమీపంలో చేరుకోగానే జాతీయ రహదారి పక్కన ఉన్న చెట్టుకొమ్మ తగలడంతో కిందపడిపోయాడు. రవీందర్‌రెడ్డి తలకు బలమైన గాయాలు కావడంతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. స్థానికులు క్షతగాత్రుడిని వరంగల్‌కు తరలించారు. ఎస్సై చందర్ ఘటనా స్థలానికి చేరుకొని జేసీపీ సహాయంతో చెట్టు కొమ్మలను తొలగించారు. అలాగే, వర్ధన్నపేటలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆవుల సతీశ్(34) తన బైక్‌పై వెళ్తున్నాడు. ఎదురుగా వస్తున్న టాటాఏస్ వాహనం బలంగా ఢీకొట్టింది. దీంతో సతీశ్‌కు బలమైన గాయాలు కావడంతోపాటు ద్విచక్ర వాహనం నుజ్జునుజ్జయింది. స్థానికులు అతడిని దవాఖానకు తరలించి, పోలీసులకు సమాచారం ఇవ్వగా విచారణ చేపట్టారు.

మతిస్థిమితం లేని వృద్ధుడి అదృశ్యం

యాకయ్య(ఫైల్)

పర్వతగిరి, డిసెంబర్ 25: మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన మతిస్థిమితం సరిగా లేని కొల్లూరి యాకయ్య(వృద్ధుడు) వారం రోజుల క్రితం కనిపించకుండా పోయినట్లు కుటుంబ సభ్యులు బుధవారం తెలిపారు. ఎంత వెతికినా ఆచూకీ లభించడం లేదని పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు 9908355851, 9652625795 నంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

పట్టణ సమీపంలో డివైడర్‌ను తొలగించిన ప్రైవేట్ వ్యక్తులు

జాతీయ రహదారిపై డివైడర్ తొలగింపు

పెట్రోల్ బంకు కోసం ప్రైవేట్ వ్యక్తుల ఇష్టారాజ్యం

వర్ధన్నపేట, డిసెంబర్ 25: మండలకేంద్రంలో పెంట్రోల్ బంకు కోసం జాతీయ రహదారిపై నిర్మించిన డివైడర్‌ను కూల్చిన ఘటన బుధవారం జరిగింది. పట్టణ సమీపంలోని సంగెపు వాగు వద్ద నూతనంగా పెట్రోల్ బంకు నిర్మిస్తున్నారు. జాతీయ రహదారిపై నిర్మించిన డివైడర్ అడ్డుగా ఉండడంతో తొలగించారు. ప్రమాదాల నివారణ కోసం జాతీయ రహదారిపై లక్షల రూపాయల వ్యయంతో ఆధునిక పద్ధతిలో గత ప్రభుత్వం డివైడర్ నిర్మించింది. ఈ క్రమంలో ప్రైవేట్ వ్యక్తులు నిర్మిస్తున్న పెట్రోల్ బంకు కోసం డివైడర్‌ను తొలగించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు విచారణ చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

మనుస్మృతి ప్రతుల దహనం

మనుస్మృతి ప్రతులను దహనం చేస్తున్న బీసీ సంఘాల నాయకులు

రాయపర్తి, డిసెంబర్ 25: మండలకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బీసీ కులాల హక్కుల సాధన సమితి సారథ్యంలో మనుస్మృతి ప్రతులను బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మనుస్మృతి కారణంగా వేల ఏళ్లుగా భారత్‌లో అగ్రవర్ణాలు నిమ్న జాతులను అంటరానివారుగా పరిగణిస్తున్నారని ఆరోపించారు. సమాజంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను చిన్నచూపు చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో గజవెల్లి ప్రసాద్, మహ్మద్ యూసఫ్, కొమ్ము రాజు, కాసుల శ్రీధరాచారి, బొట్ల భరత్, మేడి శ్రీను, రాజు, రవి పాల్గొన్నారు.

కంకర రోడ్డుపై ఇబ్బందులు పడుతూ వెళ్తున్న వాహనదారులు

నత్తనడకన కోట రోడ్డు పనులు

ఖిలావరంగల్, డిసెంబర్ 25 తూర్పుకోటలో కంకర రోడ్డుపై ప్రయాణం సాహసమని చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు నెలలకు నూతన రోడ్డు నిర్మాణంతో పాత రోడ్డును తవ్వి కంకర పోసి చదును చేయించింది. ఆ తర్వాత పది నెలలు కావొస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులెవరూ పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తూర్పుకోట మీదుగా ధర్మారం, వంచనగిరి, వసంతపురం, కాట్రపల్లి, కుంటపల్లి, సంగెం తదితర గ్రామాల ప్రజలు ఈ రోడ్డుమార్గం ద్వారానే వరంగల్‌కు రాకపోకలు సాగిస్తుంటారు. అలాగే, ఆర్టీసీ బస్సులు కూడా వెళ్తుంటాయి. అయితే, కంకర రోడ్డుపై బైక్‌లు అదుపు తప్పి పడిపోతున్నాయి. దీంతో గాయాలపాలవుతున్నామని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్వరగా రోడ్డును నిర్మించాలని ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో నిరసన కూడా తెలిపారు. పనులు నత్తనడకన సాగుతుండడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు.

దసరా రోడ్డు వద్ద నిలిచిన నీరు

రోడ్డుపై నిలుస్తున్న నీరు..

కరీమాబాద్, డిసెంబర్ 25: పైపులైన్ లీకేజీతో రోడ్డుపై నీరు నిలుస్తోంది. అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని ప్రధాన రహదారిలో అసంపూర్తి పనులతో దసరా రోడ్డు గుంతలమయంగా మారింది. నీరు నిలుస్తుండడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఏకశిల హాస్పిటల్ ఎదుట ఆందోళన

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 25: హనుమకొండలోని ఏకశిల హాస్పిటల్ ఎదుట ఆందోళన చేశారు. నెక్కొండ మండలం తోపనపల్లికి చెందిన రవళి(26)కి కిడ్నీలో రాళ్లు రావడంతో ఈ నెల 20న ఏకశిల హాస్పిటల్‌లో చేర్పించారు. చికిత్స అందిస్తున్న వైద్యులు రవళి మృతి చెందినట్లు బుధవారం చెప్పారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే రవళి మృతి చెందిందని ఆరోపిస్తూ ఆమె భర్తతోపాటు కుటుంబీకులు, బంధువులు ఆస్పత్రి ఎదుట నిరసన తెలిపారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఐసీయూ ఎదుట బైఠాయించారు.

నిలువెత్తు నిర్లక్ష్యం..

వాటర్‌ట్యాంకు నుంచి కారుతున్న నీరు, బురదమయమైన పోలీస్‌స్టేషన్ ఆవరణ

కరీమాబాద్, డిసెంబర్ 25: పోలీసుల నిర్లక్ష్యంతో తాగునీరు వృథాగా పోతూ పోలీస్‌స్టేషన్ ఆవరణ బురదమయంగా మారుతున్నది. మామునూరు స్టేషన్ ఆవరణలో పోలీసుల కోసం వాటర్‌ట్యాంకు నిర్మించారు. ట్యాంకు నింపిన తర్వాత మోటర్ స్విచ్ ఆఫ్ చేయాల్సి ఉంటుంది. కానీ, ట్యాంకు నిండినా మోటర్ స్విచ్ఛాఫ్ చేయడం మర్చిపోతున్నారు. దీంతో నీరు వృథాగా పోవడమే కాకుండా ఆవరణ అంతా బురదమయంగా మారుతున్నదని వాపోతున్నారు. పోలీసుల నిర్లక్ష్యంపై స్టేషన్‌కు వచ్చే వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

అశోక్‌నగర్‌లో మోటర్ అపహరణ

ఖానాపురం, డిసెంబర్ 25: మండలంలోని అశోక్‌నగర్ గ్రామానికి చెందిన రైతు బండి రవికి చెందిన వ్యవసాయ మోటర్‌ను బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. బాధితుడి కథనం ప్రకారం.. అశోక్‌నగర్ శివారులోని తుంగబంధం పంటకాల్వ నుంచి తన పొలానికి సాగునీరు అందించేందుకు కొన్నేళ్ల క్రితం మోటర్ ఏర్పాటు చేసుకున్నాడు. బుధవారం ఉదయం తన పొలం వద్దకు వెళ్లగా మోటర్ కనిపించలేదు. ఈ మేరకు పోలీసులుకు ఫిర్యాదు చేసినట్లు రవి తెలిపాడు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

'కులవర్గ జమిలి పోరాటాలతోనే బహుజనులకు రాజ్యాధికారం'

కాశీబుగ్గ, డిసెంబర్ 25: కులవర్గ జమిలి పోరాటాలతోనే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యమని సీపీయూఎస్ఐ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. బుధవారం లేబర్‌కాలనీలోని తెలంగాణ జంక్షన్‌లో ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ, దళిత బహుజన శ్రామిక విముక్తి 26వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతు దేశంలో వేలాది ఏళ్లుగా ఉన్న కుల వర్గ వ్యవస్థ అంతం కావాలంటే కుల వర్గ జమిలి పోరాటాలే శరణ్యం అన్నారు. కార్యక్రమంలో గడ్డం శరత్, దామెర మొగిలి, మల్లేశం, పిట్టల రాజమోగిలి సోమ రామూర్తి, లింగాల ఇమ్మానియల్, బుల్లెట్ వెంకన్న, నేతి లలిత, గడ్డం సరిత, సూదమల్ల అశోక్, కేడల ప్రసాదు, నలిగంటి చంద్రమౌళి, ఐతం నగేష్, చాపర్తి కుమార్‌గాడ్గే, ఇంగ్లి రాజు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

కంచె లేకుండా ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

నల్లబెల్లి, డిసెంబర్ 25: మండలంలోని మూడుచెక్కలపల్లె గ్రామ గిరిజన ఆశ్రమ పాఠశాల ఎదురుగా ఉన్న రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. అయితే, కాంట్రాక్టర్ కంచె ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని రైతులు, పశుపోషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్‌తో విద్యుత్ అధికారులు కుమ్మ